ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.01.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో 38వ జాతీయ క్రీడలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఈ వేడుకలను ప్రారంభించారు.
2. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దడంలో ఒడిశా కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోది అన్నారు. భువనేశ్వర్ లో రెండు రోజుల పాటు జరిగే "ఉత్కర్ష్ ఒడిశా - మేకిన్ ఒడిశా" సదస్సును ఆయన ఈరోజు ప్రారంభించారు.
3. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్ లో దేశీయ, అంతర్జాతీయ సవాళ్ళను ఎదుర్కొనే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రాధాన్యతలను వెలువరించే అవకాశముంది.
4. మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న ICC అండర్-19 మహిళల టీ-20 ప్రపంచ కప్ లో భారత్, స్కాట్లాండ్ జట్టును 150 పరుగుల తేడాతో ఓడించింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన త్రిష 59 బంతుల్లో 110 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది.

---------------------------

**NATIONAL GAMES**

ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో 38వ జాతీయ క్రీడలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. కేంద్ర మంత్రులు, భారత ఒలింపిక్ సంఘం సభ్యులు, జాతీయ క్రీడాకారులతో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది క్రీడాకారులు ఈ జాతీయ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఉత్తరాఖండ్‌లో 8 జిల్లాల్లోని 11 నగరాల్లో 35 క్రీడా విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయి. ఈ ఏడాది జరిగే జాతీయ క్రీడలకు మౌళి మకుటం కాగా గ్రీన్ గేమ్స్ అనేది ఇతివృత్తం. ఈ క్రీడా సంబరం ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతుంది.

**NSD**

---------------------------

**Utkarsh Odisha**

ఎవరూ ఊహించని రీతిలో ఒడిశా రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధికి కేంద్రంగా మారబోతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, ఆశయాలకు, అవకాశాలకు అలవాలంగా మారిన ఒడిశా- పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను విజయపథంలో నడిపిస్తుందని, 'మోదీ గ్యారంటీ' పేరిట ఈ విషయమై భరోసా ఇచ్చేందుకే తాను ఈ రాష్ట్రానికి వచ్చానని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో 'ఉత్కర్ష్ ఒడిశా మేకిన్ ఒడిశా-2025' పేరిట రెండు రోజుల పాటు జరిగే సదస్సును ప్రధానమంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. భారత్ ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

తీర్చిదిద్దడంలో ఒడిశా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఒడిశా లోని మధ్య, చిన్న తరహా పరిశ్రమలను, యువత ప్రారంభిస్తున్న స్టార్టప్ కంపెనీలను, పరిశోధనా కార్యకలాపాలను ప్రోత్సహించవలసిందిగా ఆయన పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు విజ్ఞప్తి చేశారు.

**NSD**

-------------------------

**Pre-Budget Expectation**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. దేశీయంగాను, అంతర్జాతీయంగాను ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా తన ఆర్థిక ప్రాధాన్యతలను వెలువరించే అవకాశం ఉంది. దేశంలో మౌలిక రంగాలను విస్తృత స్థాయిలో మెరుగుపరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈసారి అభివృద్ధి, ఉపాధి కల్పన, ఆర్థిక విచక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని ప్రజలు, నిపుణులు భావిస్తున్నారు.

**NSD**

----------------------

**Gadkari-Abhay**

2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా దాదాపు 5 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయని, లక్షా 80 వేల మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కారీ తెలిపారు. ఢిల్లీలో గ్రామీణాభివృద్ధి,

సాంకేతిక కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ప్రాజెక్ట్ అభయ్ ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించినవారిలో 66 శాతం మంది 18 నుంచి 34 సంవత్సరాలలోపు వారేనని గడ్కారీ వివరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా స్థూల జాతీయోత్పత్తికి 3 శాతం మేర నష్టం వాటిల్లుతుందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------

**India-Srilanka**

భారత మత్స్యకారులను అరెస్టు చేసే క్రమంలో శ్రీలంక నావికా దళాలు కాల్పులు జరపడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ లో శ్రీలంక తాత్కాలిక హై కమిషనర్ ను భారత విదేశాంగ శాఖ తన కార్యాలయానికి పిలిపించింది. కొలంబోలోని భారత రాయబార కార్యాలయం కూడా ఈ అంశాన్ని శ్రీలంక ప్రభుత్వం వద్ద లేవనెత్తిందని భారత విదేశీ వ్యవహారాల శాఖ వర్గాలు తెలియజేశాయి. ఈ తెల్లవారుజామున 13 మంది భారత మత్స్యకారులను అదుపులోకి తీసుకునే క్రమంలో శ్రీలంక నావీ కాల్పులు జరిపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు మత్స్యకారులకు జాఫ్నా టీచింగ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇదే ఘటనలో మరో ముగ్గురు మత్స్యకారులు స్వల్పంగా గాయపడ్డారు.

**NSD**

-------------------

**Rijiju-Kharge**

గంగా నదిలో పవిత్ర స్నానాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసినట్లుగా భావిస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తప్పుబట్టారు. మహా కుంభమేళాను కించపరిచేలా కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆయన అన్నారు. గంగా నదిలో పవిత్ర స్నానం చేయడం వంటి ఆధ్మిక ఆచారాలు ప్రజల విశ్వాసానికి సంబంధించిన అంశాలని, వీటివల్ల పేదరిక నిర్మూలన జరగదని మంత్రి వివరించారు. బిజెపి నేతలు ఫోటోల కోసమే సంగమ స్థానంలో పవిత్ర స్నానాలు చేసేందుకు పోటీ పడుతున్నారని, దీనివల్ల పేదరిక నిర్మూలన జరుగుతుందా అని మల్లికార్జున ఖర్గే మధ్యప్రదేశ్ లోని పేకకావో బైబాపు జై భీమ్ పార్టీ కార్యక్రమంలో ప్రశ్నించారు.

**NSD**

---------------------

**BEATING RETREAT**

న్యూఢిల్లీలోని విజయ్ చౌక్ లో బీటింగ్ రిట్రీట్ వేడుక రేపు నిర్వహిస్తారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, కేంద్ర సాయుధ పోలీస్ దళాలు ప్రదర్శించే బ్యాండ్ల ఫుట్ ట్యాపింగ్ సంగీతంతో పాటు దాదాపు 30 రకాల సైనిక విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇతర కేంద్ర మంత్రులు హాజరవుతారు.

**NSD**

---------------------

**CM**

రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దావోస్ పర్యటనలో లక్షా 80వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించడం - గత 14 నెలల పాలనలో ప్రభుత్వం సాధించిన కీలక విజయాల్లో ఒకటని అన్నారు. పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని, యువతకు నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో సింగపూర్ ఇన్‌స్టిట్యూట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఇటీవల దావోస్ పర్యటన సందర్భంగా చేసుకున్న ఒప్పందాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన తోసి పుచ్చారు.

**MSM/MSL**

-------------------------

**Cricket-Result**

మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న ICC అండర్-19 మహిళల 20-20 ప్రపంచ కప్ లో భారత్, స్కాట్లాండ్ జట్టును 150 పరుగుల తేడాతో ఓడించింది. భారత జట్టు నిర్దేశించిన 209 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో స్కాట్లాండ్ - 14 ఓవర్లలో కేవలం 58 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత జట్టు తరఫున ఆయుషీ శుక్లా నాలుగు వికెట్లు తీసుకోగా, వైష్ణవి శర్మ, గొంగడి త్రిష చెరి మూడు వికెట్లు పడగొట్టారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన గొంగడి త్రిష 59 బంతుల్లో 110 పరుగులు చేసి నాటవుట్ గా నిలిచారు. అండర్ 19 టీ20

మహిలల ప్రపంచ కప్ లో సెంచరీ చేసిన తొలి బారత క్రీడాకారిణిగా ఆమె చరిత్ర సృష్టించారు.

**NSD**

--------------------

**CRICKET-IND VS ENG**

మరోవైపు గుజరాత్ రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న మూడవ అంతర్జాతీయ పురుషుల టీ20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బారత్ తరపున టీ20లో అత్యదిక వికెట్లు తీసిన అర్షదీప్ ను అనూహ్యంగా పక్కన పెట్టి షమికి చోటు కల్పించారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు 2-0తో ఆధిక్యంలో ఉంది.

**NSD**

-----------------------

**Utkarsh Odisha:Make in Odisha**

Prime Minister Narendra Modi today said Odisha will soon become the epitome of industrial development that no one ever imagined. The Prime Minister said Odisha is the land of new aspiration, opportunity and optimism that will lead all investors and industrialists to reach the pinnacle of success and he has come to Odisha to give a guarantee for this and it is 'Modi's Guarantee'. Inaugurating the 'Utkarsh Odisha, Make in Odisha Conclave-2025' at Janata Maidan in Bhubaneswar this morning, the Prime Minister said Odisha has always been on his priority as he had visited about 30 times since becoming the Prime Minister of the country. He said, the role of Odisha in making India the third largest economy of the world is very significant. Mr Modi said he has faith in the capacity of Odisha and its people to make the state one of the fastest growing economies among all the states.The Prime Minister also called up on the investors and industrialists to support MSMEs, startups by youths, research and

innovation activities in Odisha and his government will provide all support to them. Chief Minister of Odisha Mohan Charan Majhi, Union Ministers Dharmendra Pradhan and Aswini Baishnaw and several other dignitaries remained present at the inaugural function.

Odisha hopes to attract investment exceeding 5 lakh crore rupees, with job creation projected to increase by 3.5 lakh, after the two-day long conclave in which about 100 MoUs are likely to be signed between Odisha state government and investors .More than 7,000 delegates, including envoys, investors and industrialists from India and 12 other countries have been participating in the business conclave.

**GADKARI - ABHAY**

Union Minister of Road Transport and Highways, Nitin Gadkari today said that nearly 5 lakh road accidents and 1.80 lakh deaths occurred in 2024. Addressing the concluding event of Project Abhay by the Centre for Rural Development and Technology in New Delhi, Mr. Gadkari highlighted that 66 percent of the deaths were in the age group of 18 to 34. He added that road accidents result in a loss of 3 percent of the country's GDP annually.

Mr. Gadkari also emphasised the need to reduce logistic costs in order to boost exports. Lauding the successful completion of the pilot phase of the Project Abhay, the minister noted the urgent need to increase the number of truck drivers, as the country currently faces a shortage of 22 lakh drivers.

**Byte-NITIN GADKARI**
**(https://x.com/nitin_gadkari/status/1884130432662528490?s=46)**

Project Abhay is an initiative aimed at improving the lives of truck drivers across the country. Over the past year, this initiative has positively impacted the lives of 50,000 truck drivers across six states and 15 cities.

**PRE-BUDGET EXPECTATION- INDUSTRY**

Union Finance Minister Nirmala Sitharaman is set to present the Union Budget for the fiscal year 2025-26 on 1st of next month. The upcoming budget is anticipated to unveil the government’s economic priorities and fiscal strategies to deal with the pressing domestic and global challenges. Experts and people are expecting that this time the government will focus on growth, job creation and fiscal prudence by emphasising on building robust infrastructure in the country.

In a special series ahead of the presentation of the Union Budget, Akashvani News is bringing the expectations of experts and people from the Union Budget.

Talking to Akashvani News, Director General of Federation of Indian Chambers of Commerce and Industry FICCI Jyoti Vij said, the Union Budget must continue to focus on strenghtening the long term growth levers.

**(BYTE : JYOTI VIJ FICCI)**

Confederation of Indian Industry CII ICTE Committee chairman Vinod Kumar hoped that there will be more focus on manufacturing, and job creation.
**(BYTE : VINOD KUMAR CII)**

**RIJIJU-KHARGE**

Union Minister Kiren Rijiju today slammed Congress President Mallikarjun Kharge over his reported comments about the dip in the Ganga. In a social media post, Mr. Rijiju said it is painful to hear that Congress is ridiculing the Mahakumbh. He added that taking a dip in the holy Ganga, going for Haj, praying in a church, lighting lamps in a monastery, bowing before the Guru Granth Sahib, or engaging in any prayer is not for poverty removal but a matter of faith. Yesterday, while addressing a party event in Mhow, Madhya Pradesh, Mr. Kharge had said that BJP leaders were competing with each other to take a dip at the Sangam for the cameras, questioning whether this would help eradicate poverty in the country.

**CRICKET - RESULT**

In the ICC Under-19 Women's T20 World Cup, India defeated Scotland by 150 runs at Bayuemas Oval Stadium in Kuala Lumpur, Malaysia, this afternoon. Chasing a target of 209 runs set by India, Scotland were all out for only 58 runs in 14 overs. For India, Aayushi Shukla bagged 4 wickets, while Vaishnavi Sharma and Gongadi Trisha took three wickets each. Earlier, the Indian team scored 208 runs, losing only one wicket in the stipulated 20 overs. For India, Gongadi Trisha scored a game-high 110 runs off 59 balls and remained not out, while G. Kamalini scored 51 runs off 42 balls. For Scotland, Maisie Maceira took one wicket.

In men's cricket, India will take on England in the third T20 International match at Niranjan Shah Stadium in Rajkot, Gujarat, today. The match will begin at 7 this evening. The Suryakumar Yadav-led Indian side is leading the five-match series 2-nil.

**INDIA - SRI LANKA**

India has lodged a strong protest over an incident involving firing by the Sri Lankan Navy during the apprehension of Indian fishermen. The Sri Lankan Acting High Commissioner in New Delhi was summoned to the Ministry of External Affairs today, and a strong protest was lodged regarding the incident. The Ministry of External Affairs said that the Indian High Commission in Colombo has also raised the matter with the Sri Lankan government.

An incident of firing by the Sri Lankan Navy during the apprehension of 13 Indian fishermen near Delft Island was reported in the early hours of this morning. Of the 13 fishermen on board the fishing vessel, two sustained serious injuries and are currently receiving treatment at the Jaffna Teaching Hospital. Three other fishermen suffered minor injuries and have been treated accordingly. Indian Consulate officials in Jaffna have visited the injured fishermen at the hospital to check on their welfare and are extending all possible assistance to the fishermen and their families.

The Ministry of External Affairs reiterated that India has always emphasized the need to address issues concerning fishermen in a humane and compassionate manner, keeping in mind their livelihood concerns. It stated that the use of force is unacceptable under any circumstances. The MEA also emphasized that the existing understandings between the two governments in this regard must be strictly adhered to.

**BEATING RETREAT CEREMONY**

Beating Retreat ceremony will be held at the Vijay Chowk in New Delhi tomorrow. In a statment Defence Ministry said, this year 30 performances will captivate the spectators with foot-tapping music of the bands from the Army, Navy, Air Force and Central Armed Police Forces. The ceremony will be graced by President Droupadi Murmu, Vice-President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Defence Minister Rajnath Singh and other Union Ministers.

The ceremony will commence with the iconic Kadam Kadam Badhaye Ja tune, followed by enthralling tunes such as Amar Bharati, Indradhanush, Jai Janam Bhumi, Nati in Himalayan Valley, Ganga Jamuna and Veer Siachen by the Pipes & Drums band.

Each band will showcase thier unique compositions. The CAPF bands will play 'Vijay Bharat', 'Rajasthan Troops', 'Aye Watan Tere Liye and 'Bharat ke Jawan'. The band of Indian Air Force will play Galaxy Rider', 'Stride', 'Rubaru' and 'Millennium Flight Fantasy' tunes. While the Imdian Navy band will play 'Rashtriya Pratham', 'Nishak Nishpad', 'Aatmanirbhar Bharat', 'Spread the Light of Freedom', 'Rhythm of the Reef' and 'Jai Bharati'. It will be followed by Indian Army band which will play 'Veer Sapoot', 'Taqat Watan', 'Mera Yuva Bharat', 'Dhruv' and 'Faulad Ka Jigar'.

**CM:** Chief Minister Revanth Reddy today said the government is committed to make the State as one trillion dollar economy. Addressing the press conference in Hyderabad, Chief Minister said achieving one lakh 80 thousand crore rupees investments during his visit to Davos will be one of the key achievements of the government in the last 14 months of its rule in the State. The investments will strengthen the State's economy. He further said with an aim to impart skills to youth, the govt has an agreement with a Singapore institute. Refuting the allegations and criticism by the opposition parties, the Chief Minister said the Opposition parties are suffering from Attention Seeking Disorder. MSM/MSL 9